క్లుప్తంగా

మొహరం ఇస్లామిక్ సంవత్సరం ప్రారంభం



క్రోసూరు: మొహరం ఇస్లామిక్ సంవత్సరం శుక్రవారం నుంచి ప్రారంభమైనట్లు మొహరం నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. గురువారం సాయంత్రం నెలవంక చూసిన అనంతరం మొహరం ప్రారంభవుతుందని అన్నారు. మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమాం హుస్సేన్ కర్బల మైదానంలో బలిదానాన్ని స్మరించుకుంటూ మానవత్వానికి పునరంకితమవుతూ 10 రోజుల అనంతరం జూలై 6వ తేదీన మొహరం నిర్వహిస్తారని తెలిపారు. మండలంలోని దొడ్లేరు, క్రోసూరు, హసనాబాద్ గ్రామాల్లో ముజావర్లు చావిడ్లలో పీర్లు ఏర్పాటు చేసి పది రోజుల సంతాప దినాలు నిర్వహించటం ఆనవాయితీ. హిందూ, ముస్లింలందరూ ఐక్యంగా పీర్ల పండగను ఘనంగా నిర్వహిస్తారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



సత్తెనపల్లి: న్యాయవాద పరిరక్షణ చట్టంను పటిష్టంగా అమలు చేయాలని సత్తెనపల్లి న్యాయవాదులు డిమాండ్ చేశారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్‌లో న్యాయవాది బి.శ్యామ్‌కుమార్‌పై మచిలీపట్నం డీఎస్పీ రాజు న్యాయవాదిని దూషించి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగూరి అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని నాలుగు న్యాయస్థానాల్లో న్యాయవాదులు శుక్రవారం విధులు బహిష్కరించి న్యాయదేవత విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదుల ఐక్యత వర్ధిల్లాలి, న్యాయవాదులపై పోలీసు జులుం నశించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చిన్నం మణిబాబు, న్యాయవాదులు కళ్ళం వీరభాస్కరరెడ్డి, దివ్వెల శ్రీనివాసరావు, జానీ ఖాజావలి, చావా బాబురావు, జొన్నలగడ్డ విజయ్‌కుమార్, ఏవీ కృష్ణారెడ్డి, బూతుకూరి రామిరెడ్డి, ఉడుముల విద్యాసాగర్‌రెడ్డి, ఇ.ఏడుకొండలు, తవ్వా హరనాథ్, ఉల్లం మధు, కాశీమాల మార్కు, బాదినేడి శ్రీనివాసరావు, నర్రా శ్రీనివాస్, కూరపాటి శ్రీరామమూర్తి ఉన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి



రాజుపాలెం: మండలంలోని పెదనెమలిపురి గ్రామ సచివాలయం–2 వద్ద దేవరంపాడు జీసస్ క్రైస్ట్ ప్రేయర్ టెంపుల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని వారు కోరారు. చెట్లు ఎక్కువగా ఉన్న ప్రదేశంలో వర్షాలు ఎక్కువగా పడతాయని అన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పాగళ్ల పూర్ణచంద్రరావు, వైస్ చైర్మన్ కోట బాబూరావు, కార్యదర్శి రమేష్‌రెడ్డి, జాన్, అబ్రహం, సామేలుబాబు, నన్నేపాముల చంద్రశేఖర్‌బాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజారావు, మహిళా కార్యదర్శి లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 88 మందికి ఉద్యోగాలు



క్రోసూరు: క్రోసూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాలో 88 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు జిల్లా నైపుణ్యాధికారి జి.తమ్మాజీరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాబ్ డ్రైవ్‌కు 10 కంపెనీలు హాజరు కాగా 225 మంది నిరుద్యోగులు హాజరయ్యారని తెలిపారు. వారిలో 88 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ జాబ్ మేళాను క్రోసూరులో నిర్వహించడం చాలా సంతోషకరమని అన్నారు. నియామక పత్రాలు అందుకున్న యువతకు అభినందలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రవీంద్ర నాయక్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ బి.అంజి రెడ్డి, కంపెనీ హెచ్‌ఆర్ ప్రతినిధులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

అలసత్వమా.. సమన్వయ లోపమా..!?

కౌలు రైతులకు అందని కౌలు కార్డులు

- ఇంత వరకు ఊసేలేని గ్రామ సభలు
- మండలంలో లక్ష్యం 2,200.. పంపిణీ చేసినవి 148
- ఖరీఫ్ సీజన్ మొదలై 25 రోజులయినా అరకొరగా పంపిణీ
- వ్యవసాయ, రెవెన్యూ అధికారుల మధ్య సమన్వయ లోపం ఉన్నట్లు సమాచారం



పొలం దున్నుతున్న కౌలు రైతు

అచ్చంపేట: అన్నదాతలపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోంది. ఖరీఫ్ మొదలై నెల రోజులు గడుస్తున్నా కౌలు రైతులకు గుర్తింపు కార్డుల జారీలో తీవ్ర అలసత్వం చూపిస్తోంది. ఫలితంగా కార్డులందక, రుణాలు దక్కక కౌలు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇంతవరకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఇస్తామన్న రూ.20,000 సాయం అందలేదు. గత ఏడాది కూడా ప్రభుత్వం రైతులకు మొండి చేయి చూపించింది.. ఈ ఏడాది కూడా అదిగో ఇస్తాం .. ఇదిగో ఇస్తామంటూ కాలయాపన చేస్తోంది. ప్రకటించిన ప్రకారం ఈ నెల 20 నాటికి అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాల్లో పడాలి. కానీ ఇంతవరకు పడలేదు.

2,200 మందికి ఇవ్వాలని లక్ష్యం

2025–26 వ్యవసాయ సీజన్‌కు గాను అచ్చంపేట మండలంలో 2,200 మందికిపైగా కౌలు రైతులకు గుర్తింపు కార్డుల పంపిణీ లక్ష్యం కాగా ఇప్పటి వరకు కేవలం 148 మందికి మాత్రమే పంపిణీ చేశారు. నిజానికి మండల వ్యాప్తంగా 5 వేలకు పైగా కౌలు రైతులున్నట్లు అంచనా. కాగా కార్డుల పంపిణీకి సంబంధించి ఇప్పటి వరకు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించలేదు.

అప్పులు చేసి సాగు

సాధారణంగా పంటల సీజన్ మొదలవ్వగానే కౌలు కార్డుల పంపిణీ సంబంధించి రెవెన్యూ, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా గ్రామ సభలను ఏర్పాటు చేసి కౌలు రైతులను గుర్తించి వారికి కార్డులు మంజూరు చేస్తారు. కానీ అలాంటి ప్రక్రియ ఇప్పటివరకు జరగలేదని రైతులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కౌలు రైతులు పంటల సాగుకు బయట వ్యక్తుల నుంచి అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకుని పంటలు సాగు చేయాల్సిన దుస్థితి నెలకొందని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ, వ్యవసాయ అధికారుల మధ్య సమన్వయ లోపం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతి ఏడాది సీజన్ ప్రారంభం కాగానే వ్యవసాయ శాఖ అధికారులు మండల పరిధిలో ఉన్న కౌలు రైతుల జాబితాను గ్రామాల వారీగా సంబంధిత వీఆర్వోలకు పంపిస్తారు. వీఆర్వోలు అప్రూవల్ చేసి తహసీల్దార్ పంపించాల్సి ఉంటుంది. కాగా వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం ఇప్పటికే అర్హుల జాబితాను తహసీల్దార్ కార్యాలయాలకు పంపిచామని చెబుతున్నారు. ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సిన వీఆర్వోల అలసత్వంతో కౌలు రైతుల గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియ జాప్యం అవుతోందని తెలుస్తోంది.

అండగా నిలిచిన గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

కౌలు రైతులకు గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అండగా నిలచింది. భూ యజమానుల హక్కులకు భంగం కలగకుండా కేవలం 11 నెలల కాలానికి సాగు ఒప్పందం చేస్తూ 2011 చట్టాన్ని సవరించి ఖరీఫ్, రబీ సీజన్లకు ఒకసారి జారీ చేసిన కార్డును మళ్లీ యజమాని అంగీకారం మేరకు రెన్యువల్ చేసుకునే వీలు కల్పించింది. భూ యజమానల్లో అపోహలు తొలగించడంతో సీసీఆర్సీ కార్డుల జారీ గణనీయంగా పెరిగింది. అసలు రైతులు మాదిరిగా కౌలు రైతులకు పంట రుణాలు అందించడంతోపాటు రైతు భరోసా, పంటల బీమా పరిహారం అందించి అండగా నిలిచింది. కూటమి ప్రభుత్వం కౌలు రైతులను విస్మరిస్తోందన్న విమర్శలు రైతుల నుంచి వినిపిస్తున్నాయి.

ప్రక్రియ ప్రారంభించాం



కౌలురైతు గుర్తింపు కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభించాం. మావద్ద ఉన్న జాబితాలన్నింటినీ వీఆర్వోలకు పంపే ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి గ్రామంలో మా సిబ్బంది కౌలు కార్డులపై కసరత్తు ప్రారంభించారు. ఈ ఏడాది 2,200 మంది కౌలు రైతులకు కార్డులు ఇచ్చే లక్ష్యాన్ని నిర్ణయించుకున్నాం. జూలై చివరి నాటికి లక్ష్యాన్ని పూర్తి చేస్తాం.

– వెంకటేశ్వర్లు, ఏవో, అచ్చంపేట

నేడు మల్లాది చంద్రశేఖర శాస్త్రి శతజయంతి సభ

అమరావతి: ప్రవచన సార్వభౌములు, శ్రీశృంగేరి శారద పీఠం, తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన పండితులు కీర్తిశేషులు మల్లాది చంద్రశేఖర శాస్త్రి శతజయంతి సభను శనివారం సాయంత్రం 5 గంటలకు స్థానిక యోగాశ్రమంలో నిర్వహిస్తున్నట్లు అఖిల భారత బ్రాహ్మణ మహా సంఘ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కౌశిక ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండడి చలపతిరావు, మల్లాది రామచంద్ర శర్మ, రామనాథశర్మ, ప్రవచనకర్తలు నోరి నారాయణమూర్తి, పుల్లాభట్ల వెంకటేశ్వర్లు, మల్లాది ప్రభాకరశర్మ, వేణుగోపాల్, రామ్మోహన శర్మ పాల్గొంటారని తెలిపారు. మండలంలోని ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.


విద్యార్థులకు పలు పోటీలు



అచ్చంపేట: పిల్లల విద్యాభివృద్ధిలో తల్లి పాత్ర అనే అంశంపై మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం వ్యాసరచన, డిబేట్, స్టోరీ టెల్లింగ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందచేసినట్లు ఎంఈవో ఏకుల ప్రసాదరావు తెలిపారు. వ్యాసరచన పోటీలలో జి.విక్టర్,(ఎంపిపిఎస్, అచ్చంపేట), హసీనా (జడ్పీహెచ్‌ఎస్, మాదిపాడు) డిబేట్‌లో జి.సహస్ర (ఆర్‌సీయం, తాళ్లచెరువు) టి.కీర్తి, జెడ్పీహెచ్‌ఎస్,మాదిపాడు), స్టోర్ టెల్లింగ్‌లో ఎస్.వెంకటలక్ష్మి (ఎంపిపిఎస్, అచ్చంపేట) పాటల పోటీలో సీహెచ్ సుప్రియ (ఎంపిపిఎస్ ఎస్సీ, వేల్పూరు) పి.నక్షత్ర (జెడ్పీహెచ్ఎస్, మాదిపాడు) పెయింటింగ్‌లో సౌమ్య, (ఎంపిపిఎస్, చామర్రు) బి.షర్మిల జెడ్పీహెచ్‌ఎస్ (మాదిపాడు) బహుమతులు సాధించినట్లు తెలిపారు.

వైఎస్సార్‌సీపీ మండల కమిటీల నియామకం

పెదకూరపాడు మండల కమిటీ ఇదే...



నరసరావుపేట: వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పెదకూరపాడు మండల కమిటీని నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మండల అధ్యక్షుడిగా బెల్లంకొండ మీరయ్య, ఉపాధ్యక్షులుగా మల్లెల కోటేశ్వరరావు, షేక్ బాజి, ప్రధాన కార్యదర్శులుగా నల్లపాటి యోహాను, మైనేని నరేంద్ర, కొండమీద వెంకటేశ్వర్లు, తెనాలి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శులుగా గంగినేని శ్రీనివాసరావు, కారంపల్లి పుల్లారావు, బత్తుల వాసు, పఠాన్ యూసఫ్‌ఖాన్, తాడిబోయిన రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎట్టే నాగేశ్వరరావు, బొక్కా ప్రవీణ్, కుంభా నాగేష్, గంగుల శేషగిరి, తలిలీపలిలు కేశవులు, చల్లా వలిరాజు, రుద్రపోగు శ్రీనివాసరావు, షేక్ కలామ్, రాము, పాటిబండ్ల బాబు, చిలకల నాగేశ్వరరావు, మునిపల్లి వెంకటేశ్వర్లు, రైతుకట్ల సురేష్, తురకా ప్రాన్సిస్, షేక్ బుడ, నల్లగొండ ఆంజనేయులు, చెంగా నాగార్జున, చెంచయ్య, క్రాప సాంబశివరావు, ఉడుముల మాధవరెడ్డి, చింతాబత్తుని ఆంతోని నియమితులయ్యారు.

బెల్లంకొండ మండల కమిటీ ఇదే...

వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పెదకూరపాడు నియోజకవర్గంలోని బెల్లంకొండ మండల పార్టీ కమిటీని నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మండల అధ్యక్షుడిగా అన్నపురెడ్డి నరిసిరెడ్డి, ఉపాధ్యక్షులుగా పాకాలపాటి షేక్ మౌలాలి, గాలం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా కొండబోయిన శ్రీనివాసరావు, చిమటా వీర్రాజు, తెల్లూరి అంజిరెడ్డి, కారుమూరి నాగార్జున, కార్యదర్శులుగా గమిడికోట నాగయ్య, షేక్ సైదా, బత్తుల బాబు, బిలవల్లి రమణారెడ్డి, బూదాటి వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఓర్సు వెంకటేశ్వర్లు, అంగోతు భాష్యానాయక్, పచ్చాల మార్కు, వల్లాల శ్రీనివాసరావు, బగ్గి ఆంజనేయులు, నారాయణపురపు నాగేశ్వరరావు, నారుమళ్ల వడ్డికాసులు, సోమాబత్తుల ఏసోబు కాటయ్య, యాలా నాయక్, బెల్లంకొండ షేక్ అహమద్, మర్రిపూడి నాగయ్య, సంగు వెంకటరావు, ఇనుముక్కల రమేష్, మర్రిమేకల హుస్సేన్, చేటూరి శ్రీను నియమితులయ్యారు.

అచ్చంపేట మండల కార్యవర్గం ఇదే...

వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పెదకూరపాడు నియోజకవర్గంలోని అచ్చంపేట మండల పార్టీ కమిటీని నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మండల అధ్యక్షుడిగా చిలకా చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా సుంకర శ్రీనివాసరెడ్డి, నల్లపాటి సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శులుగా గొటిక శ్రీనివాసరెడ్డి, చిట్యాల దావీదు, పసుపులేటి జాలయ్య, కుందురు రామాంజనేయులు, కార్యదర్శులుగా ఐలా నరేంద్ర, కిలారి అప్పయ్య, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, దండా సత్యనారాయణరెడ్డి, యాంపొంగు మరియదాసు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మునగాల శేషగిరి, వేమవరపు నరసయ్య, తుపాకుల సాంబయ్య, వేమరవాపు రాజారావు, కంబాల శ్రీనాధరావు, పెరికల శౌరిబాబు, బానావత్ భూక్యానాయక్, కొట్టె కోటేశ్వరరావు, బండారి ఆనందకుమార్, చిలకల బెంజిమెన్, గుంజి వెంకటరావు, పాగెల్లి శ్రీను, షేక్ జిలాని, కొలకలూరి పేరయ్య, మహేశ్వరరెడ్డి, కొమ్మవరపు విజయబాబు, కొమ్మవరపు వెంకటేశ్వరరావు, సందెపోగు సురేష్‌బాబు, సుంకర శ్రీనివాసరెడ్డి, రామావత్ హనుమంతునాయక్, దేసు నగేష్ నియమితులయ్యారు.

అమరావతి మండల కమిటీ ఇదే...

వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పెదకూరపాడు నియోజకవర్గంలోని అమరావతి మండల పార్టీ కమిటీని నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మండల అధ్యక్షుడిగా భవిరిశెట్టి హనుమంతరావు, ఉపాధ్యక్షులుగా కంభంపాటి శేషారావు, షేక్ రెహమాన్, ప్రధాన కార్యదర్శులుగా రామిశెట్టి నాగేశ్వరరావు, అరుకుట్ల పోతురాజు, చాలా రమేష్, బాకి శివ, సెక్రటరీలుగా బొమ్మారెడ్డి మాధవరెడ్డి, యేకుల సుందరరావు, పుల్లంశెట్టి రామకృష్ణ, తోకల సూరిబాబు, దారా ప్రసాదు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కోవూరి వెంకటేశ్వరరావు, గుడివాడ ముత్తయ్య, ఆలా గంగ, కైతపల్లి శాంసన్, బంకా సత్యానందం, షేక్ మస్తాన్‌వలి, చిలకా జోజిచక్రవర్తి, పోతురాజు వంశీకృష్ణ, బత్తుల బాలయ్య, బుల్లా వందనం, గోవిందు అనిల్, పాదిలి సుబ్బారావు, నల్లిబోయిన గణేష్, రత్నాకరం ప్రసాదరాజు, షేక్ రసూల్, పారేపల్లి గోపి, తేలుకుట్ల సాంబశివరావు, బలుసుపాటి శ్రీను, జనుముల సూరి నియమితులయ్యారు.

క్రోసూరు మండల కమిటీ ఇదే...

వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రోసూరు మండల పార్టీ కమిటీని నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మండల అధ్యక్షుడిగా వేలాది అప్పారావు, ఉపాధ్యక్షులుగా భీమిరెడ్డి మదన్‌మోహన్‌రెడ్డి, షేక్ జాన్‌బాషా, ప్రధాన కార్యదర్శులుగా మంకుపూర్ణ చంద్రరావు, గొర్రెపాటి రాజు, వడ్లమూడి దేవదానం, వేల్పుల రామకృష్ణ, కార్యదర్శులుగా గానుపల్లి సురేష్, పరీదా చిన్నప్ప, బూసిరాజు పుల్లారావు, దోసకాయలపాటి వెంకటేశ్వర్లు, ఊటుకూరి క్రిస్తురాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జెర్రిపోతు కిరణ్, షేక్ అక్రమ్, జెర్రిపోతు కన్నారావు, ఢీకొండ లక్ష్మయ్య, దేవెళ్ల వెంకటేశ్వర్లు, వాసా వీరాంజనేయులు, షేక్ కరిముల్లా, కిన్నెర వెంకటేశ్వర్లు, చిలకా రవికుమార్, పారుపల్లి భాస్కరరావు, షేక్ చినశ్రీను, ఏకుల దాసు, నక్కా నాగరాజు, తిప్పిరెడ్డి కాసిరెడ్డి, చింతకుంట్ల భాస్కర్, తోకల భీష్మయ్య, కాటం వెంకటరెడ్డి, దొండేటి వీరారెడ్డి, సయ్యద్ బాజిసైదా (గుర్రం), వేదలపురు శ్రీమాన్, జంగా సుధీర్‌కుమార్, నల్లగొర్ల నాగేశ్వరరావు నియమితులయ్యారు.

ఇది విద్యాలయం కాదు... దేవాలయం

కోట వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ, ఏపీ సెక్రటేరియట్



మాట్లాడుతున్న కోట వెంకటేశ్వర్లు

అచ్చంపేట: అచ్చంపేటలోని తుమ్మేపల్లి శ్రీరాములు జిల్లా పరిషత్ హైస్కూలును తాను ఒక విద్యాలయం మాత్రంగానే భావించడంలేదని.. దేవాలయంగా భావిస్తున్నానని ఏపీ సెక్రటేరియట్ జాయింట్ కార్యదర్శి కోట వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక తుమ్మేపల్లి శ్రీరాములు జిల్లా పరిషత్ హైస్కూలు ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలు ప్రారంభించారు. వేడుకలకు హాజరైన వెంకటేశ్వర్లు తన అనుభవాలను పూర్వ విద్యార్థులతో పంచుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు వేసిన పునాది వల్లనే తాను గ్రూప్–1 స్థాయి ఆఫీసరు హోదాకు వెళ్లగలిగానని చెప్పారు. పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షులు మరో పూర్వవిద్యార్థి చార్టెర్డ్ అకౌంటెంట్ ఉప్పల శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ తనకు ఈ స్థాయినిచ్చిన పాఠశాలకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేనని అన్నారు. ఇదే పాఠశాలలో చదివిన మంగళగిరి మున్సిపల్ కమిషనర్ కంతమనేని శకుంతల మాట్లాడుతూ ఆనాడు దాత తుమ్మేపల్లి శ్రీరాములు దయతోనే ఈ స్థాయికి చేరుకోగలిగామన్నారు. ఈ పాఠశాలలో పనిచేసిన ప్రథమ ఉపాధ్యాయుడు గోపాలకృష్ణమూర్తి పిల్లల సహకారంతోనే పాఠశాలకు పూర్వ వైభవం వచ్చిందని పలువురు పూర్వ విద్యార్థులు తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన హెచ్‌ఎం చిగురుపాటి కళ్యాణి పాఠశాల చరిత్రను వివరించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ వజ్రోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ప్రసాదు, పూర్వ విద్యార్థుల సంఘ కార్యదర్శి పసుపులేటి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయిలో విద్యార్థులకు పలు పోటీలు



పెదకూరపాడు: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో తల్లి పాత్రపై వక్తృత్వ, వ్యాసరచన, క్విజ్, పాటలు, డ్రాయింగ్, కథల పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి సత్యనారయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. సీనియర్స్, జూనియర్స్, సబ్–జూనియర్స్ విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. వక్తృత్వ పోటీల్లో సీనియర్స్ విభాగంలో షేక్ ఆఫ్రోజ్, జూనియర్స్‌లో కె.దివ్యజ, సబ్ జూనియర్స్‌లో యామినీ శ్రీలు, వ్యాసరచనలో నస్రిన్, ఆఫ్రిన్, నవ్య, పాటల పోటీల్లో షాదీ, దీపిక, వెన్నెల, నాగ ఉపాసన, యాస్మిన్, డ్రాయింగ్‌లో మోహన్ గణేష్, మైనికా లక్ష్మీ, సఫ్రీన్, కథలలో డోలేష్, సింధు, సిమ్రన్, నాటికలలో సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థులు, జీఆర్‌సీఆర్‌కే విద్యార్థులు గెలుపొందినట్లు సత్యనారయణ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణ పాల్గొన్నారు.

మలేరియాపై అప్రమత్తంగా ఉండాలి

పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక



త్యాళ్ళూరులో...



నకరికల్లులో...

పెదకూరపాడు: మలేరియాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 75త్యాళ్ళూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక అన్నారు. మలేరియా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం 75త్యాళ్ళూరులో మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ వర్షకాలం మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధుల బారిన పడకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. సత్తెనపల్లి సబ్‌యూనిట్ అధికారి బేగ్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతతో పాటు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు దిలీప్‌కుమార్, శ్రీనివాసరావు, సుభాషిని, పీహెచ్‌ఎస్ దుర్గకుమారి, హెల్త్ అసిస్టెంట్‌లు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలతోనే మలేరియా అంతం

నకరికల్లు: మలేరియా రాకుండా అప్రమత్తంగా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ సూచించారు. మండలంలోని కండ్లకుంట, రూపెనగుంట్ల గ్రామాల్లో శుక్రవారం మలేరియా నివారణ మాసోత్సవాల ర్యాలీ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టారు. మలేరియా అంతం మనతోనే.. మనందిరిలో మార్పుతో.. మలేరియా అంతం సాధ్యం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 30వ తేదీ వరకు మలేరియా వ్యాధి నివారణ మా సోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికా రి కుంచాల శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులకు విద్యార్థులు దూరంగా ఉండాలి

పణిదం పీహెచ్‌సీ వైద్యాధికారి కవిత



విజేతలకు బహుమతులు అందిస్తున్న డాక్టర్ కవిత, హెచ్‌ఎం పద్మలత



బ్యాగ్‌లను పంపిణీ చేస్తున్న డాక్టర్, ఎంఈవో



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఆర్‌బీఎస్‌కే జిల్లా కో ఆర్డినేటర్ డా.స్వర్ణరాజేశ్వరి

సత్తెనపల్లి: పొగాకు, దాని ఉత్పత్తులకు విద్యార్థులు దూరంగా ఉండాలని పణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి యుఎస్ఎల్ కవిత అన్నారు. మండలంలోని పణిదం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం(ఎన్‌టీసీపీ)లో భాగంగా విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవిత మాట్లాడుతూ పొగాకు, దాని ఉత్పత్తుల వినియోగం వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్‌ఎం ఎ.పద్మలత మాట్లాడుతూ గ్రామ స్థాయిలో మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, గ్రామ, పాఠశాల కమిటీలు ప్రజలకు పొగాకుతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించి పొగాకు రహిత గ్రామాలకు పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు గోపీచంద్, లాస్య, జితేంద్ర ఫణిలకు ప్రశంసాపత్రం, స్కూల్ బ్యాగ్ బహుమతులుగా అందించారు. ఉపాధ్యాయులు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొగాకు వాడడం వలన అనేక రోగాలు

రాజుపాలెం: పొగాకు వాడడం వలన తెలియకుండనే అనేక రోగాలు వస్తాయని, క్యాన్సర్ కూడా వస్తుందని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పాల్‌రవి తెలిపారు. మండల కేంద్రంలోని రాజుపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో పొగాకు నియంత్రణ కార్యక్రమంపై శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించి ఉత్తమ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, స్కూల్ బ్యాగ్‌లను అందించారు.డాక్టర్ పాల్‌రవి మాట్లాడుతూ పొగాకు వాడడం వలన ఆరోగ్యం దెబ్బతింటుందని అవగాహన కల్పించారు. ఎంఈవో–1 బి.మల్లికార్జునశర్మ, హెచ్‌ఎం శైలజ, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ముప్పాళ్ళ: జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ముప్పాళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ముందుగా పొగాకు ఉత్పత్తుల వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు ఆర్‌బీఎస్‌కే జిల్లా కో ఆర్డినేటర్ డా.స్వర్ణరాజేశ్వరి, పీహెచ్‌సీ వైద్యులు డా.జయకృష్ణప్రవీణ్, హోమియో వైద్యులు పద్మావతిలు అవగాహన కలిగించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లోని విజేతలకు బహుమతులు అందించారు. హెచ్‌ఎం కె.నాగేంద్రమ్మ, సీహెచ్‌ఓ దస్తగిరి, సూపర్‌వైజర్, పీఈటీ, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్

సత్తెనపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ, స్కీం వర్కర్లు, అసంఘటిత రంగ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సీపీఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని పుతుంబాక భవన్‌లో శుక్రవారం జరిగిన సీపీఎం సత్తెనపల్లి పట్టణ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ నాయకుడు మునగా వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెకు సీపీఎం సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాసి కార్మికులకు నష్టం కలిగించే, యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికులకు తీరని ద్రోహం చేసిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ నేపథ్యంలో జూలై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో విసిగిపోయిన ప్రజానీకం పాల్గొని నిరసనను తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సీపీఎం పట్టణ కార్యదర్శి డి.విమల, సీపీఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు చలమయ్య, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు ఉచిత నేత్ర వైద్య శిబిరం



సత్తెనపల్లి: పెన్షనర్లు ఉచిత నేత్ర వైద్య సేవలను వినియోగించుకోవాలని ఏపీ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ పల్నాడు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో శుక్రవారం నరసరావుపేట డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సీవిజన్ వైద్యశాల సహకారంతో పెన్షనర్స్‌కు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పెన్షనర్లు నేత్రాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం పలువురు పెన్షనర్లు నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన పెన్షనర్లకు నరసరావుపేటలో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తామని వైద్యశాల బాధ్యులు తెలిపారు. వైద్యశాల బాధ్యులు 10 కుర్చీలను పెన్షనర్స్ కార్యాలయా నికి వితరణ చేశారు. టాటా ఇన్సూరెన్స్ మేనేజర్ త్రివేణి వారి సంస్థల గురించి వివరించారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ సత్తెనపల్లి అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ ప్రసాద్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.